# (DT01)

**Total No. of Questions : 5]** **[Total No. of Pages : 2**

## M.A. (TELUGU) DEGREE EXAMINATION, MAY – 2018

## First Year

## PRESCRIBED TEXT

**Time : 3 Hours** **Maximum Marks : 70**

**అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

***Q1)*** a) ఈ క్రింది వానిలో ఒకదానికి సమగ్రవ్యాఖ్య రాయండి. **(10)**

i) అతిరుచిరాగ తుండయిన యాతనికిన్ హృదయ ప్రమోదమా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులానిలాపవ
ర్జిత కుసుమాక్ష తావళులు సేసలు వెట్టిన యట్టిరైరి సం
పతదళినీ నినాద మృదుభాషల దీవనలొప్పనిచ్చుచున్.

ii) భీష్మద్రోణ కృపాది ధన్వినిక రాభీలంబు దుర్యోధన
గీష్మాదిత్య పటుప్రతాప విసరాకీర్ణంబు శస్త్రాస్త్రజా
లోష్మ స్ఫార చతుర్విధోజ్జ్వల బలాత్యు గ్రంబుదగ్రధ్వజా
ర్చిష్మ త్త్వా కలితంబు సైన్యమిది యేఁజేరంగ శక్తుండనే.

b) ఈ క్రింది వానిలో ఐదింటికి సందర్భసహితవ్యాఖ్యలు రాయండి. **(10)**

i) మునిశక్తి కెంతయుఁజోద్యమంది.

ii) ఉగ్రతంబమ్మిన యట్టికోపపరుపాలికి భామలువోవనోడరే.

iii) మనకుంబురి బాసటలేర యెవ్వరున్

iv) నివుఋగవిసిన మెఱయని నిప్పవోలె.

v) తల్లి లేక యెట్లు తానుదయించె

vi) వడకుం గుబ్బలి కుమారి వడవడ వడకన్

vii) తాండవంబాడె మిన్నేటి తరగపిండు.

viii) పాత్రాశయ యగుచుధాత్రి ఁబదపడి యలమెన్

ix) బత్తి గనిపించి నేనేల పలుచనైతి.

x) మాచెలి ఁగెరలించితేని మాటలు వచ్చున్.

***Q2)*** a) శకుంతల గుణగణాలను పరిశీలించండి. **(12½)**

(లేదా)

b) పాఠ్యభాగమాధారంగా తిక్కన కవితా శైలిని వర్ణించండి.

***Q3)*** a) పాఠ్యభాగ మాధారంగా పాల్కురికిసోమన భాషావైశిష్ట్యాన్ని తెలపండి. **(12½)**

(లేదా)

b) పాఠ్యభాగమాధారంగా శ్రీనాథుని రచనా వైవిధ్యాన్ని సమీక్షించండి.

*Q4)* a) పాఠ్యభాగమాధారంగా రామ రాజభూషణుని శ్లేష ప్రాధాన్యాన్ని పేర్కొనండి. **(12½)**

(లేదా)

b) చేమకూర వెంకటకవి కథాకథనాన్ని పాఠ్యభాగమాధారంగా వివరించండి.

*Q5)* a) కన్యాశుల్కంలోని మధురవాణి పాత్రౌచిత్యాన్ని అభివర్ణించండి. **(12½)**

(లేదా)

b) కన్యాశుల్కంలోని సాంఘిక స్థితిగతులను పరిశీలించండి.

♦♦♦♦

# (DT02)

**Total No. of Questions : 10]** **[Total No. of Pages : 1**

## M.A. (Telugu) DEGREE EXAMINATION, MAY – 2018

## (First Year)

## INTRODUCTION TO GENERAL LINGUISTICS

**Time : 3 Hours** **Maximum Marks : 70**

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

***Q1)*** భాషపుట్టుక, వ్యాప్తిని గురించి వివరించండి.

***Q2)*** ఇండో ఆర్యన్ భాషా కుటుంబాన్ని గురించి సమీక్షించండి.

***Q3)*** ధ్వనుల్లో వచ్చిన మార్పులను గురించి విశదీకరించండి.

***Q4)*** పదం - పదాంశాలను నిర్వచించి, వాటిని తులనాత్మకంగా తెలపండి.

***Q5)*** పదనిర్మాణంలో వస్తున్న మార్పులను గురించి వివరించండి.

***Q6)*** భాషల పునర్నిర్మాణంలో చేయవలసిన కృషిని గురించి చర్చించండి.

***Q7)*** తెలుగులోని సన్నిహిత, సాంస్కృతికా దానాలను గురించి పేర్కొనండి.

***Q8)*** మాండలికాన్ని నిర్వచించి వైయక్తిక మాండలికాలను పరిశీలించండి.

***Q9)*** శబ్దాల ఆధారంగా ధ్వనులను గురించి అధ్యయనం చేయండి.

***Q10)*** ఈ క్రింది వానిలో నాల్గింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.

a) తులనాత్మక భాష

b) మధ్య ద్రావిడ భాషలు

c) స్థల మాండలికాలు

d) వర్ణం - సవర్ణం

e) తెలుగు వాక్యనిర్మాణం

f) మానవభాషాలక్షణాలు

g) వాగింద్రియాలు

h) ధ్వనిశాస్త్రం

♦♦♦♦

(DT03)

**Total No. of Questions : 10]** **[Total No. of Pages : 2**

# M.A. (Telugu) DEGREE EXAMINATION, MAY – 2018

## First Year

## Outlines of Telugu Literature

**Time : 3 Hours** **Maximum Marks : 70**

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదుప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం

***Q1)*** వాఙ్మయం, సారస్వత, సాహిత్య శబ్దార్థాల పుట్టుపూర్వోత్తరాలను తెలపండి.

***Q2)*** ప్రాఙ్నన్నయ యుగంలోని పద్యశాసనాలను సమీక్షించండి.

***Q3)*** నన్నయ భారతాంధ్రీకరణ పద్ధతిని నిరూపించండి.

***Q4)*** పాల్కురికిసోమన రచనలను గురించి వివరించండి.

***Q5)*** తిక్కన రచనా శైలిని పరిశీలించండి.

***Q6)*** భాస్కర రామాయణ కర్తృత్వాన్ని విశదీకరించండి.

***Q7)*** శ్రీనాథుని కాలం, జీవిత చరిత్రాంశాలను తెలియజేయండి.

***Q8)*** పోతన భాగవతంలోని భక్తి తత్త్వాన్ని అభివర్ణించండి.

***Q9)*** క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు రాయండి.

a) తెలుగు సాహిత్యం - యుగవిభజన

b) పావులూరిమల్లన

c) శివకవియుగం - భాష

d) కేతన

e) ఎర్రనరచనాశైలి

f) దగ్గుపల్లిదుగ్గన

g) వెన్నెలకంటి సూరన

h) భట్టుమూర్తి

***Q10)*** ఈ క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు రాయండి.

a) దేవులపల్లి

b) సినారె

c) కందుకూరి

d) జాషువా

e) స్వీయచరిత్ర

f) కథానిక

g) వ్యాసం

h) నవల

♦♦♦♦

# (DT04)

**Total No. of Questions : 5]** **[Total No. of Pages : 2**

## M.A. (TELUGU) DEGREE EXAMINATION, MAY – 2018

## First Year

## Study of Telugu Grammar, Prosody and Poetics

**Time : 3 Hours** **Maximum Marks : 70**

***Q1)*** క్రింది వానిలో ఐదు సూత్రాలకు వ్యాఖ్యలు రాయండి. **[5 × 3 = 15]**

a) యరలవలు లఘువులనియలఘువులని ద్వివిధంబులగు.

b) తాను,నేను పదంబుల ద్రుతంబునకు సంశ్లేషంబులేదు.

c) సంబోధనంబునందు బహువచనం బునకారగాగమంబగు.

d) బహువచనము పరంబగునపుడు డలటరలయుత్వం బునకులోపంబు బహుళంబుగానగు.

e) నిర్ధారణ షష్ఠికిలోపల వర్ణకంబగు.

f) కారము క్షార శబ్దభవము.

g) నెన్నడాదులన్ నెఱిదగు.

h) కంటెవర్ణకంబు పరంబగునపుడును గొన్నియెడల నగాగమంబు చూపట్టెడు.

i) చతుర్థికిం బొంటె వర్ణకంబునగు.

j) తమ్ముగుజ్జులు, చిలుకమొకరి యిత్యాదులు విశేష్య పూర్వపద కర్మధారయంబులు.

***Q2)*** క్రింది వానిలో ఐదు ప్రయోగాలకు లక్షణపూర్వకంగా వివరణ రాయండి. **[5 × 3 = 15]**

a) ఏలితిపుడు

b) మగనికిని

c) జగత్తు

d) కొడవళ్లులు

e) వేగంటి

f) ఎచ్చోటు

g) కోట

h) ముంగోపము

i) మీతల్లికాన

j) కమ్మందేనె

***Q3)*** క్రింది వానిలో నాలుగు పారిభాషిక పదాలను వివరించండి. **[4 × 4 = 16]**

a) దంత్యము

b) సంశ్లేషము

c) ద్రుతప్రకృతికము

d) ఆగమము

e) స్వత్వము

f) డుమంతము

g) అనుదంతము

h) సమానపదము

i) కరణము

j) ఔపశ్లేషికము

***Q4)*** క్రింది వానిలో మూడింటిని సోదాహరణంగా వివరించండి. **[3 × 4 = 12]**

a) ఋప్రాస

b) సమలఘుప్రాస

c) సంధిగతప్రాస

d) సరసయతి

e) సంయుక్తయతి

f) భిన్నయతి

***Q5)*** క్రింది వానిలో మూడింటిని సోదాహరణంగా వివరించండి. **[3 × 4 = 12]**

a) త్రాసము

b) ఉగ్రత్వము

c) అవహిత్థ

d) త్రప

e) సుప్తి

f) అధ్యానము

♦♦♦♦

# (DT05)

**Total No. of Questions : 10]** **[Total No. of Pages : 1**

## M.A. (Telugu) DEGREE EXAMINATION, MAY – 2018

### First Year

### Modern Trends in Telugu Poetry

**Time : 3 Hours** **Maximum Marks : 70**

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం

***Q1)*** భావకవిత్వంలోని సంఘసంస్కరణ సాహిత్యాన్ని పరిశీలించండి.

***Q2)*** భావకవిత్వంలోని ప్రకృతి కవిత్వం తీరుతెన్నులను పేర్కొనండి.

***Q3)*** అభ్యుదయ కవిత్వ పరిణామాన్ని నిరూపించండి.

***Q4)*** హేతువాద కవిత్వ పరిణామ వికాసాలను వివరించండి.

***Q5)*** దిగంబరకవిత్వ లక్షణాలను తెల్పి, దాని పరిణామాన్ని పరిశీలించండి.

***Q6)*** విప్లవ కవితా వికాసాన్ని విశ్లేషించండి.

***Q7)*** అరాచకవాదం, డాడాయిజం, ఇమేజిజాలను గురించి పేర్కొనండి.

***Q8)*** దువ్వూరి రామిరెడ్డి కవితా తత్వాన్ని సమీక్షించండి.

***Q9)*** జాషువా కవితా శైలిని విశ్లేషించండి.

***Q10)*** క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి.

a) రాయప్రోలు సుబ్బారావు

b) గుంటూరు శేషేంద్రశర్మ

c) దాశరథి

d) శివసాగర్

♦♦♦♦